# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd.No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 10
7-3-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


రాజ్యసభ ఎన్నికలొస్తున్నాయంటే....

## అందరి గుండెల్లో నూ గుబులే!

రాజ్యసభ ఎన్నికలు సమీపించేకొద్దీ, రాజధాని రాజకీయ వాతావరణం వేడెక్కి పోతూంది. రోహిణీకార్తెవలె భగ భగ మంటూంది; పెగలు పొగలు క్రక్కుతూంది. మార్చి 10, నామినేషన్లకు చివరి తేది. అందువల్ల ఇప్పటివరకు ఏ పార్టీ కూడా అభ్యర్థుల పేర్లు ఖరారుచేయలేదు. రాష్ట్రంలో ఇప్పుడు ఖాళీ అవుతున్న స్థానాలు ఆరు. ఒక్కొక్క అభ్యర్థి మొదటి ఓట్లతో సునాయాసంగా గెలుపొందడానికి 43 మంది ఎమ్మెల్యేల మద్దతుకావాలి.

ప్రస్తుతం తెలుగుదేశం సభ్యులసంఖ్య 203. ఒక ఇండిపెండెంటు సభ్యుడు వారిని బలపరుస్తున్నాడు. ఈ బలంతో తెలుగుదేశం సులభంగా 4 సీట్లు పొంద గలదు. మార్క్సిస్టుపార్టీ గనుక వారినే బలపరిస్తే మరొక 11 ఓట్లు లభిస్తాయి. అప్పుడు, ఐదోస్థానం గెలవడానికి ఒక్కటే ఒక్క ఓటు తక్కువ.

మార్క్సిస్టుల మద్దతు లేకున్నా, దేశం ఎమ్మెల్యేలందరూ నిజాయితీగా వ్యవహరిస్తే, రెండవ ఓటు బలం వారికి ఐదవ స్థానం తెచ్చిపెట్టే అవకాశంవుంది.

### మా రాజకీయ పరిశీలకుడు

కాంగ్రెసుకు ఒక స్వతంత్రుడితో కలిసి 50 ఓట్లున్నాయి. అందువల్ల వారికి ఒకసీటు ఖాయం. ఇక సి పి ఐ కి 11, బి జె పి కి 8, జనతాకు ముగ్గురు, మజ్లిస్‌కు నలుగురు ఎమ్మెల్యేలున్నారు. వీరిలో సి పి ఐ స్వతంత్రంగా అభ్యర్థిని నిలబెడ్తానని ప్రకటించింది. విజానికి కాంగ్రెసు, తెదేలను మినహాయించి తక్కినపార్టీలన్నీ ఒకటైనా, సిపిఐ గెల్చే అవకాశంలేదు. అందువల్లే వారుతమ అభ్యర్థికి మద్దతు పలుకవలసిందిగా తెలుగుదేశాన్ని అభ్యర్థించారు. అయితే ఎన్. టి. ఆర్. ఈ కోరికను నిరాకరించారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో తమ మాట వినకుండా జలగం వెంగళరావును గెల్పించడానికి తోడ్పడ్డారు కాబట్టి, మీకు మద్దతిచ్చేదిలేదు పొమ్మని ఖండితంగా తేల్చిచెప్పేశారు ఎన్. టి. ఆర్. మార్క్సిస్టులు కూడా సి పి ఐ కు వత్తాసుపలికే అవకాశంలేనట్లే. ఈ పరిస్థితులలో సి పి ఐ ఎన్నికల వ్యూహం ఏమిటన్నది అప్పుడే తేలదు. అయితే కార్పొరేషన్ ఎన్నికలలో తమపై కూసిన కారుకూతలకు శిక్షగా, వారిఅభ్యర్థిని ఒక్కరినైనా ఓడించితీరాలని బి జె పి, జనతా వంటి మిత్రపక్షాలు పట్టుదలతో వున్నారు.

మిత్రపక్షాలన్నీ ఏకమై కాంగ్రెసు మిగులుఓట్లు, మజ్లిస్‌ల మద్దతుపొందగలిగితే ఒక స్వతంత్ర అభ్యర్థి సునాయాసంగా గెలువగల్గే అవకాశంవుంది. అప్పుడతనికి 44 ఓట్లువస్తాయి.

తెలుగుదేశంమాత్రం మార్క్సిస్టుల మద్దతులేకుండానే ఐదుస్థానాలకు పోటీ చేయడానికి ఎన్నికల వ్యూహం రచిస్తూంది. అభ్యర్థుల నిర్ణయంకూడా జరిగిపోయినట్లే చెప్తున్నారు. 9 తేది, ఆదివారం తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యవర్గం సమావేశమై లాంఛనంగా ఈ పేర్లను ఆమోదించి ప్రకటిస్తుంది.

ఈ అభ్యర్థులెవరన్నది బ్రహ్మరహస్యంగా వుంది. అభ్యర్థిత్వాలు ఆశించే వారి జాబితా చాలా పెద్దది కావడంతో, అదృష్టవంతులెవరో చెప్పలేకున్నారు. రాజ్యసభ సభ్యులయ్యేవారు యువకులై, హిందీ, ఇంగ్లీషు భాషా పరిజ్ఞానంకల్గి, చొరవగా దూసుకుని పోగల్గేవారుగా వుండాలని ఎన్. టి. ఆర్ నియమం విధించారట. ఇది ప్రచారానికే; అసలు నిబంధన తనకు విధేయులై వుండడం.

—కొరవ 8 వ పేజీలో


ఇళ్లు కట్టడ మెంత
అందమైన కల
అనుకున్న రీతిలో
అన్నీ సమకూరితేనే
ఆ కల నిజమయ్యేది
మీ సుందర స్వప్నాలను
సొగసైన భవనాలుగా
తీర్చి దిద్దడానికి
సిమెంటు, స్టీలు
సరసమైన ధరలకే
అందిస్తాం, రండి

మా సంస్థకిది ఐదవ వార్షికోత్సవం
అందుకోండి మా అభినందనసుమం



మార్చి 12 మాకు పుట్టినరోజు

కామాక్షి స్టీల్స్

ఫోన్ : 5575, 5374   రెసి : 5727 (KRK), 5309 (GRR)

హోల్ సేల్ ఇనుప వ్యాపారులు : జి.సి., జి.పి.,బి.పి.షీట్స్, టాటా స్టీల్స్, ఆంగిల్ అయిరన్, ఛానెల్స్, ప్లాట్స్, రాడ్స్ రౌండ్స్ మొదలగునవి.

నెల్లూరుజిల్లా డంప్ స్టాకిస్టులు : ఏ.సి.సి. సిమెంటు   స్టాకిస్టులు : ఆంధ్ర సిమెంట్

భారీ కట్టడములు, ఫ్యాక్టరీలు, థియేటర్లకు కావలసిన సిమెంట్ అందుబాటైన ధరకు సప్లయిచేయుట మా ప్రత్యేకత.

మా అనుబంధ సంస్థలు :

కామాక్షి ఏజన్సీస్
ట్రంకురోడ్డు, నెల్లూరు

కోరమాండల్ సిమెంట్ డీలర్స్

కనకదుర్గ స్టీల్ ట్రేడర్స్
ఏ. సి. నగర్, నెల్లూరు.

రాశి సిమెంట్ డీలర్స్


తన స్వీయానుభవాలను ఆధారంగా చేసు   కథావస్తువు
కాని ఈ సినిమా తీశారంటారు.   లోని సారాన్ని ఎంత

# పినాకినీ తీరం

సంపన్నులు.

## రాజకీయపార్టీలు

నన్ను చాలా కాలంగా ఒక ధర్మసందేహం పీడిస్తున్నది. ధనవంతులు ఇటు కమ్యూనిస్టు వైపో లేక అటు బి. జె. పి. వైపో మొగ్గుచూపుతున్నారు. ఎందువల్ల అనేది ఆ సందేహం.

ఆ సందేహం నిరాధారమైనదా? లేక, అందులో కొంతనిజమున్నదంటారా?

ఒకప్పుడు కాంగ్రెస్‌కు ధనికులపార్టీ అని పేరుండేది: అది వాస్తవంకూడా. కాని అందులో తేడావుంది. స్వాతంత్ర్యోద్యమకాలంలో దేశభక్తితో కాంగ్రెస్‌లో చేరినవారు ఒకరకం; స్వాతంత్ర్యానంతరం అధికార అధ్యాయంలో కలుసుకున్నవారు రెండోరకం. అప్పటికీ కాంగ్రెస్‌ను కేవలం పేదలపార్టీ అనలేము కాని; సంపన్నులు కాంగ్రెస్‌కంటే ఇటు కమ్యూనిస్టుపార్టీవైపుకో, అటు బి. జె. పి. వైపుకో ఆకర్షితులవుతున్నారు. ఎందువల్ల? సిద్ధాంతాలపట్ల విశ్వాసంతోనా? లేక, తమకు కాంగ్రెస్‌లోకంటే ఆ పార్టీలవల్ల భద్రత ఎక్కువని భావించి నందువల్లనా? లేక ఆవర్గాలను ఆకట్టుకోవడంలో ఆపార్టీనాయకులలో ప్రత్యేకమైన ఆకర్షణశక్తివుందా? ఈ సందేహాలకు సమాధానాలు ఆయాపార్టీలలో చేరుతున్న సంపన్నులు చెప్తే తెలుసుకోవలసిందేగాని, వారైతే నాకు అవగాహనకు రావడంలేదు.

ధనికులు సాధారణంగా అన్నిపార్టీలకు అనుకూలంగావుంటారు: ఏ పార్టీ వారుపోయి విరాళంఅడిగినా 'లేదు' అనరు. ముఖ్యంగా ఎన్నికలలో కాంగ్రెస్‌వాదులనుకునే ధనికులుకూడా కాంగ్రెస్ ప్రత్యర్థులకు తగినంతగానే నిధులు సమర్పించుకుంటారు. వారికి రాజకీయ విశ్వాసాలకంటే, తమ శ్రేయస్సుకు ఎవరివల్లా భంగం కలగకూడదనేది ముఖ్యం. దానికి అందరి మంచీఅవసరం. అందువల్లే బహిరంగంగా ఒకరిని అభిమానిస్తే రహస్యంగా ఎక్కువమందిని ఆదరిస్తుంటారు, అటువంటి తటస్థవైఖరి వారికవసరం.

నెల్లూరులో అటు ఆ ఆస్పత్రి, ఇటు ఈ ఆస్పత్రి పోటాపోటీలను చూస్తుంటే నాకు మొదట పేర్కొన్న ధర్మసందేహం కలిగింది. రెండూ ప్రజల ఆరోగ్యంకొరకే కాబట్టి. ఈ పోటీలూ ఆరోగ్యకరమైనవే ననాలి! ఐతే నాకొక పేరాశ-ఇటువంటి సంస్థలు రాజకీయాలకతీతంగా ఎదగాలని, కేవలం సేవాసంస్థలుగానే విలసిల్లాలని; అంతమాత్రమే!

## తుఫాను సభ-

## కాంగ్రెస్ కార్యదర్శి

దురుద్దేశ్యంతో వ్రాస్తున్న విషయం కాదు; అందువల్ల అపార్థం చేసుకోవద్దని మనవి.

ఆమధ్య తుఫాను నష్టాలు, సహాయ కార్యక్రమాల విషయమై చర్చించడానికి కలెక్టరుగారు అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశాడట. కాంగ్రెస్‌పక్షంగా దానికి హాజరైంది ఎవరో తెలుసా?- అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి కాదు; కార్యదర్శి పి. వి. సుబ్బారెడ్డిగారట. బహుశా సుబ్బారెడ్డిగారు వూరిలో వుండి వుండకపోవచ్చు: లేక ఇంతకంటే ముఖ్యమైన కార్యక్రమాలుండి దీనికి హాజరు కాలేకపోయివుండవచ్చు.

అధ్యక్షునికి వీలులేనప్పుడు కార్యదర్శి హాజరుకావచ్చు:అందులో తప్పేమీ లేదు. కాని హాజరయిన ఆ కార్యదర్శి ఎవరుగావుంటే బాగుంటుందనేదే ప్రశ్న. నా అభిప్రాయం ఒకపార్టీకి ప్రాతినిధ్యం వహించే అధికారి వాస్తవ విషయాలు గట్టిగా మాట్లాడగలిగివుండాలి; నిర్మొగమోటంగా వ్యవహరించగలిగివుండాలి. జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి అయితే అయివుండవచ్చుగాని అటువంటి బాధ్యత పి.వి.సుబ్బారెడ్డిగారు నిర్వర్తించగలరా? ఆయన మొదటినుండి రాజకీయవాది అయివుంటే, ప్రజాసేవారంగంలో పని చేసినవాడైవుంటే అటువంటి బాధ్యతను నిర్వర్తించడంలో పి. వి. సుబ్బారెడ్డి ఎవ్వరికీ తీసిపోడు. ఆయన ప్రభుత్వోద్యోగంనుండి మొన్ననే రిటైర్ అయ్యాడు; నిన్నటివరకు కలెక్టరు సుజాతారావుగారికి అనధికార సహాయకుడుగా పనిచేశాడు. అంటే ఒకవిధంగా చెప్పాలంటే 'నబార్డినేషన్‌కు' అలవాటు పడినవాడేకాని, స్వతంత్రపోకడకు ఆయనజీవితంలో అవకాశం దొరకలేదు. అటువంటివ్యక్తి కలెక్టరు సమావేశానికి కాంగ్రెస్ ప్రతినిధిగా హాజరైతే "సార్ సార్" అనే సబార్డినేషన్ ధోరణిలోతప్ప ధాటిగా మాట్లాడగలడా అనేది పలువురి అనుమానం.

తుఫానుకు గురియైన జిల్లా దక్షిణ ప్రాంతంలో స్వయంగా అనుభవం గలిగిన పలువురు కాంగ్రెస్ వాదులున్నారు; మాజీ ఎం. పి. లు, ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు, ఆఖరుకు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులుకూడా వున్నారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు అటువంటివారి పేరేనైనా పంపివుంటే ఎంత వుచితంగా వుండివుండేది? కాంగ్రెస్ ప్రతిష్ఠగల సంస్థ. దాని వ్యవహారాలు, కార్యకలాపాలు ఒక 'మాకరీ'గా వుండగూడదనేది నాబోటి దాపస్తుల ఆకాంక్ష!

— నిశా




LINTAS RIN 86 264 TL

## న్యూస్‌పొయిట్రి

### టౌన్ బస్సు

నెల్లూర్లో టౌన్‌బస్సు
నిండా క్రిక్కిరిసిన జనం
ఇరుకుల గరుకుల
కుదుపుల్లో ఎగురుతూన్న
పుష్పకవిమానం:
ఓవర్ లోడింగు
ఓవర్ టేకింగు పరామాములు
పాటించరెప్పుడూ గవర్నమెంటురూలు
టిక్కెట్టు చించేదొకడు
చిల్లర అడిగేదొకడు
డబ్బామీద క్లీనర్‌దెబ్బ
సడన్‌బ్రేకు డ్రైవర్.... అబ్బ!!
ప్రయాణీకులకు
ఏమున్నది గొప్ప?
ఒళ్ళంతా హూనం తప్ప??

### నవయుత

బెల్‌బాటం ప్యాంటు
క్లాస్‌కాదది బొమ్మల జాకెట్టు
సాగదీసిన మీసకట్టు
పైనేమో హిప్పీజుట్టు
ఈ ఆకారం:
నవయువతకు
శ్రీకారం చుట్టు!!

— వేపకొమ్మ

# నెల్లూరు కబుర్లు

విచారణకుడు

### శాసన సభలో చక్కెర ఫ్యాక్టరీ

నెల్లూరు చక్కెర ఫ్యాక్టరీ ఎం డి ... పోటీపడిన. రైతులకు చెల్లించవలసిన 6 కోట్ల ... ప్రస్తావన వచ్చింది. మంత్రిగారు ఎం డి. చే సమర్థించారు. ఈ ఎం. డి. రైతులపై ... కాంగ్రెస్ గ్రూపు ... ప్రకటించారు.

తెలుగు దేశం ప్రభుత్వంలో ... ప్రజలను పీడించేవారికి ఆదరణ అవరి మితిమన్న సంగతి తెలిసింది గదా. వగచి లాభమేమిటి?

### రాష్ట్రపతిరాక ఫార్సు-కొదండరాం అరెస్టు

నెల్లూరులో తమ సంస్థ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ... చెక్ ... సింగ్ వస్తున్నా రని ప్రచారం చేసిన 'పివర్స్' సంస్థ చైర్మన్ శ్రీ టి. కోదండరాం ... వివరాలు ... ఆ స్థానం పొందాగారు. ... తెలిసింది.

నెల్లూరు స్పిన్నింగ్‌మిల్ మాజీ ఛైర్మన్ అయిన టి. కోదండరాం స్వగ్రామం అల గానిపాడట: కలకత్తాలో ఎం బి బి ఎస్ చదివానని చెప్పాడట: తర్వాత రాజమండ్రిలో ఒక నాట్య శిక్షణా కేంద్రం పెట్టాడట; ఆ విద్యార్థినులచేత రెండు సార్లు రాష్ట్రపతి ఎదుట నాట్య ప్రదర్శనలు చేయించాడట. అతని రెండవ భార్య ఒక ముస్లిం స్త్రీ అట; ఆమెకు రాష్ట్రపతి కుటుంబ సభ్యులతో పరిచయాలున్నాయట. ఈ సంబంధాలన్నీ పురస్కరించుకొని కోదండరాం, రాష్ట్రపతిని నెల్లూరు రమ్మని పిల్చాడట; ఆయన అంగీకరించారని చెప్పాడితడు.

అయితే ఈరాక సందర్భంగా పెద్ద ఎత్తున బ్యాంకు అప్పులిప్పిస్తామనిచెప్పి టౌన్లలో 1600 మందివద్దనుండి దరఖాస్తులు ... వసూలు చేశాడట. దానితో గలభా రేగింది. పోలీసులు రంగంలోకి దిగారు. రాష్ట్రపతి పేరు దుర్వినియోగం చేసినందుకు కోదండరాంను అరెస్టుచేసి, ఛీటింగ్ కేసు పెట్టారు. అతనినుంచి రాష్ట్రపతి ... రాష్ట్రపతి ప్రధాని ప్రభృతులు స్వీకరించేటప్పుడు తీసుకున్నారు. వీటిలో కొన్ని నిజమైనవి, మరికొన్ని ట్రిక్ ఫోటోగ్రఫీ చేసినవి. డి. ఎస్. పి. శ్రీ లక్ష్మణమోహన్ ఈ అరెస్టుచేశారు. అరెస్టు సమయంలో కోదండరాం దగ్గర రూ 22,200 ల డబ్బు దొరికిందట; మరొక 70 వేలు రెండుబ్యాంకులలో డిపాజిట్‌చేసివున్నాడట. కోదండరాం మాత్రం తానెవర్నీ మోసం చేయలేదని, రాష్ట్రపతి నిజంగానే నెల్లూరు వస్తానన్నాడని చెప్తున్నాడట.

ఇదిట్లావుంటే కోదండరాం, కారుకు జాతీయపతాకం తగిలించుకొని తిరుగుతున్నాడట ఆ కేసుకూడా పెట్టారితనిపై.

### రమేష్ రెడ్డికి చీవాట్లు

యువశక్తి అధ్యక్షుడు శ్రీ రమేష్ రెడ్డికి అన్నగారినుంచి, ఆయన అల్లుడు గారినుంచికూడా తలవాచేటట్లు చీవాట్లు లభించాయట. జిల్లా పాలనా యంత్రాంగంలో అనవసరంగా జోక్యంచేసుకుంటున్నాడని, అతిగా ప్రవర్తిస్తున్నాడని శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, ముగ్గురు మరాఠీలంటి ఎమ్మెల్యేల తీర్య ... రామకృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, మణెయ్య, రమేష్‌రెడ్డిపై ఫిర్యాదుచేశారట. దానిఫలితమే ఈ చీవాట్లు.

### గూడూరు మున్సిపాలిటీ

గూడూరుమున్సిపాలిటీ గబ్బుగబ్బుగా రోతరోతగా తయారైవుంది. పరిపాలనలో ఏ విభాగం చూసినా ముక్కులదిరిపోయే అవినీతి దుర్గంధం; దీనిఫలితమే ననుకుంటాము. కౌన్సిలర్ శ్రీ వెర్రి రామచంద్రయ్య రాజీనామా. సవివరంగా చర్చించడానికి ఈ వారం స్థలంలేదు: మరొకసారి ముచ్చటించుకుందాం.

### ఇంటర్ ప్రాక్టికల్స్ 10 తేది జరుగుతాయి

జిల్లాలోని 6 డిగ్రీకాలేజిల ఇంటర్ విద్యార్థులకు 10 తేదినుండి ప్రాక్టికల్స్ జరుగుతాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో వీటి నిసిర్వహిస్తారని డి ఇ ఓ శ్రీ వై. మస్తాన్‌రెడ్డి తెలియజేస్తున్నారు. వివరాలివి-

వి. ఆర్. కాలేజి- కె. ఎ. సి. కాలేజి, కోవూరు కాలేజీలలో; గూడూరు ఎస్. కె. ఆర్. ప్రభుత్వ కాలేజి దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో; కావలి జవహర్ భారతి- ఎ. బి. ఎం. జూనియర్ కాలేజిలో; నెల్లూరు వేణుగోపాలస్వామి- జి. వి. ఆర్. జూనియర్‌కాలేజీలో; విద్యానగర్ కాలేజి- కోట మహిళా కాలేజీలో; వెంకటగిరి విశోదయ- జ్ఞానోదయ మహిళా జూనియర్ కాలేజిలో; నెల్లూరు సర్వోదయ- కోవూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో జరుగుతాయి.

### సమ్మెలు

జిల్లాలో కాలేజి లెక్చరర్లు. పాఠశాల టీచర్ల సమ్మెలు దిగ్విజయంగా జరిగిపోతున్నాయి. ప్రాక్టికల్స్‌కి డి ఇ ఓ వేరే ఏర్పాట్లు చేశాం; రేపు 19 నుంచి ప్రారంభం కావలసిన పరీక్షలనేమి చేస్తారో మరి. టీచర్ల సమ్మెవల్ల 7 తరగతి పరీక్షలకుకూడా అంతరాయం కలుగుతుంది.



పివర్స్ సంస్థ ఛైర్మన్ టి. కోదండరాం ప్రధానితో తనకు పరిచయముందని చెప్పుకోవడానికి ట్రిక్ ఫోటోగ్రఫీతో సృష్టించిన ఒక ఫోటో.

### పరిసరాల సంస్థ

నెల్లూరు జిల్లాలో పరిసరాల పరిరక్షణ సంస్థ ప్రారంభమైంది: 27 తేది వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీ ఎస్. జయ రామ రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ షేక్ కరీముల్లా అధ్యక్షించారు; సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వి. రెడ్డి స్వాగతం కార్యదర్శి శ్రీ బి. మల్లికార్జున్ వందనాలు చెప్పారు.

పరిసరాలలో కాలుష్యంపై విజ్ఞానదాయకమైన ప్రసంగాలు చేశారు వక్తలు.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు (9672) | | |
| .. | పాతవి | 1800-00 |
| .. | కొత్తవి | 1370-00 |
| ఐ. ఆర్. 20 | | 1330-00 |


ORSON
FOR PERFORMANCE




• New Monitor Styling
• Unparalleled picture quality

AUTHORISED DEALERS :
SAINATHAN & Co.
Trunk Road, NELLORE. Phone : 5078



నిర్మల వక్కపొడి

వ్యాపారస్తులకు క్యాష్ డిస్కౌంట్

5 పై. గ్రోసుకు రూ 2-00
10 పై. గ్రోసుకు రూ 4-00
డీలక్స్ 1 కిలోకి రూ 0-50

మా షాపువద్దనే కొన్నవారికి మాత్రమే యివ్వబడును.

నిర్మల నట్ పౌడర్ మ్యా. కం.
ట్రంకురోడ్డు - నెల్లూరు.
ఫోన్ : 4796, 3795



కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల

సింహపురి నగర నందనోద్యాన వనంలో
ప్రతిదినం విన్పించనున్నాం

కోకిల గానం

వసంతశోభాస్వాదనకై పైవారం ఇక్కడే చూడండి

కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల కోకిల

# KORA INSTITUTE OF MEDICAL/ENGINEERING ENTRANCE COACHING, NELLORE-3.

EAMCET '86 పరీక్షలకు 2-4-86 నుంచి ఇంజనీరింగ్, 4-4-86 నుంచి
మెడికల్ ఎంట్రెన్స్ శిక్షణ తరగతులు ప్రారంభమగును.

సీటు కావలసినవారు మార్చి 28 తేది లోపల రూ. 100-00 అడ్వాన్సు కట్టి (Not Refundable)
రిజర్వు చేసుకొనవచ్చును. బాలురకు, విడిగా బాలికలకు ప్రత్యేక పరిమిత హాస్టలు వసతి కలదు.

వివరాలకు సంప్రదించండి :

**KORA**
23/2451. Achari Street,
NELLORE-3. Ph. 6054

**B. VINAY BABU**
Tekkemitta,
NELLORE-3. Ph. 5542

"చేర్చుకుంటాం పరిమితంగా-సాధిస్తాం విజయాన్ని అపరిమితంగా"

గమనిక : 1957 EAMCET కు జూనియర్ ఇంటర్ పరీక్షలు వ్రాసిన వారికి 10-5-86 నుండి
శిక్షణ తరగతులు ప్రారంభమగును.



అందరికీ అందుబాటులో,
బస్టాండ్లకు, ఆఫీసులకు, వ్యాపార సంస్థలకు అందిపుచ్చుకునే దూరంలో

# హోటల్ స్వాగత్

ఎయిర్ కండిషన్డ్

గువ్వల వెంకటసుబ్బారెడ్డి కాంప్లెక్స్
జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, నెల్లూరు-3.
ఫోన్ : 5785

**12-3-86 తేది బుధవారం**
**ఉదయం 10-54 - 10-58 గం॥ మధ్య**

దక్షిణభారత చలనచిత్ర మండలి అధ్యక్షులు
**శ్రీ ఎం. ఎస్. రెడ్డిగారిచే**
**శుభ ప్రారంభం**
**అందరికీ ఇదే మా ఆహ్వానం**



విశాలమైన గదులు, నవనాగరికమైన వసతులు
ఆహ్లాదకరమైన వాతావరణం, ఆకర్షణీయమైన భవనం

గువ్వల శ్రీనివాసులురెడ్డి
గువ్వల సుధాకర రెడ్డి


సంపాదకుడు. ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీరామమూర్తి, జమీన్‌రైతు ప్రెస్. 17/170. తిప్పరాజువారి వీధి, నెల్లూరు-524001